teenmaardesk@gmail.com
RNI no TELTEL/2021/86151

# తీన్మార్

నేటి వాస్తవాలు... తెలుగు దిన పత్రిక

ములుగు | సంపుటి : 04 | సంచిక : 49 | చీఫ్ ఎడిటర్ : రెడ్డి శేఖర్ | గురువారం | 24 జూలై 2025 | పేజీలు : 08 | వెల ₹5

Published from Mulugu Circulated by Warangal, Khammam, Hyderabad, Nalgonda, Mahabubnagar, Rangareddy,Medak, Karimnagar, Nizamabad, Adilabad.

## ఈ నెల 25న కేబినెట్ సమావేశం

### భేటీలో పాల్గొననున్న డిప్యూటీ సీఎం, మంత్రులు, సీఎస్



హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధ్యక్షతన ఈ నెల 25న సచివాలయంలోని 6వ అంతస్తులో సాయంత్రం 4 గంటలకు కేబినెట్ సమావేశం జరగనుంది. ఈ భేటీలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు, ప్రభుత్వ సలహాదారులు, సీఎస్ రామకృష్ణా రావు పాల్గొనున్నారు. అయితే, కేబినెట్ భేటీలో చర్చించాల్సిన పలు అంశాలపై ప్రత్యేక ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలు, ప్రభుత్వ కార్యదర్శులు అజెండా అంశాలను సాధారణ పరిపాలన విభాగానికి పంపాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సీఎస్ రామకృష్ణ రావు బుధవారం సర్క్యూలర్ జారీ చేశారు.

## కంచ గచ్చిబౌలి కేసులో మరోసారి
# సుప్రీం కోర్టు సిరియస్

### జైల్లలోకి అధికారులు పంపాల్సి ఉంటుంది
### అధికారులకు మరోసారి హెచ్చరికలు జారీ



తెలంగాణ బ్యూరో, జులై 23 (తీన్మార్ న్యూస్): వివాదాస్పద హెచ్‌సీయూ కంచ గచ్చిబౌలి కేసు విచారణలో భాగంగా అధికారులకు సుప్రీం కోర్టు మరోసారి హెచ్చరికలు జారీ చేసింది. అక్కడికక్కడే తాత్కాలిక జైళ్లను ఏర్పాటు చేసి అందులోకి అధికారులు పంపాల్సి ఉంటుందని భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ బీఆర్ గవాయ్ బుధవారం హెచ్చరించారు. కంచ గచ్చిబౌలి

మిగతా 2 లో



# తెలంగాణలో రహదారుల
# విస్తరణకు మోక్షం

## 15 జాతీయ రహదారులకు మహర్దశ



- నాలుగు వరుసలుగా విస్తరించడానికి అనుమతి ఇచ్చిన కేంద్రం
- ఈ ప్రాజెక్టు 2028 నాటికి పూర్తికావాలని లక్ష్యం
- రూ. 33,690 కోట్లతో 1,123 కిలోమీటర్ల మేర విస్తరణ

కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 15 జాతీయ రహదారులను నాలుగు వరుసలుగా విస్తరించడానికి అనుమతి ఇచ్చింది. దీని కోసం రూ. 33,690 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 1,123 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేస్తారు. ముఖ్యంగా, రద్దీని తగ్గించడంతో పాటు ఇతర రాష్ట్రాలకు రవాణా సదుపాయాన్ని మెరుగుపరచడమే ఈ నిర్ణయం ప్రధాన లక్ష్యం.

- 2 లో..



## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌కు
### బండి సంజయ్ లేఖ

విచారణకు హాజరు కాలేనని పేర్కొన్న కేంద్ర మంత్రి బండి

.. వివరాలు 2లో



## పీఎం-కుసుమ్ యోజనతో రైతులకు అదనపు సాయం


తెలంగాణకు 450 మెగావాట్ల సోలార్ ప్లాంట్లు

20 వేల సౌర పంపులు

తెలంగాణ ప్రభుత్వంపై కిషన్ రెడ్డి విమర్శలు

.. వివరాలు 2లో

## బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి
# అభ్యర్థిగా ప్రకటించాలి



ప్రకటిస్తే ఇండియా కూటమితో మాట్లాడుతా

సీఎం రేవంత్ రెడ్డి కామెంట్


ఉరాష్ట్రపతి ఎన్నిక నిర్వహనకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు

ఈ మేరకు ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తున్న ఈసీ

రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు సన్నాహాలు

మరో నెల రోజుల్లో పూర్తికానున్న ఉప రాష్ట్రపతి ఎన్నిక

02



## అందరికీ ఉపాధి కల్పించడమే భారతదేశ AI వ్యూహం లక్ష్యం

### కేంద్ర మంత్రి అశ్విని వైష్ణవ్

న్యూ ఢిల్లీ, జులై 23 (తీన్మార్ న్యూస్): ఎలక్ట్రానిక్స్ మరియు ఐటీ మంత్రి అశ్విని వైష్ణవ్ మాట్లాడుతూ భారతదేశంలో బలమైన సమాచార సాంకేతిక వ్యవస్థ ఉందని, ఇది వార్షికంగా 250 బిలియన్ డాలర్లకు పైగా ఆదాయాన్ని సృష్టిస్తుందని మరియు ఆరు మిలియన్లకు పైగా ప్రజలకు

మిగతా 2 లో

## ములుగు జిల్లాలో రికార్డు స్థాయిలో
# వర్షపాతం నమోదు

### 26 గంటల్లో 36సెం.మీల రికార్డు వర్షపాతం
### రెండు గంట్లోనే 11 సెం.మీ వర్షపాతం నమోదు




ములుగు, జూలై 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణలో ఎడతెరిపి లేకుండా వర్షాలు పడుతున్నాయి. కొన్ని జిల్లాల్లో భారీ వర్షాలు పడుతున్నాయి. ములుగు జిల్లా వెంకటాపురంలో 26 గంటల్లో 36సెం.మీల రికార్డు వర్షపాతం నమోదయ్యింది. జులై 23న ఉదయం రెండు గంట్లోనే 11 సెం.మీ

మిగతా 2 లో



## బీసీ రిజర్వేషన్ల అంశంలో
# బీజేపీ ద్వంద వైఖరి

### అసెంబ్లీలో ఆమోదం తెలిపి పార్లమెంట్‌లో అడ్డుకుంటుంది

బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదు

దమ్ముంటే అక్కడ తొలగించి తెలంగాణ గురించి మాట్లాడాలి

సవాల్ విసిరిన సీఎం రేవంత్ రెడ్డి

న్యూ ఢిల్లీ, జూలై 23 (తీన్మార్ న్యూస్): బీసీ రిజర్వేషన్ల విషయంలో బీజేపీ వ్యవహరిస్తోన్న తీరుపై సీఎం రేవంత్ రెడ్డి ఫైర్ అయ్యారు. బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి అవలంబిస్తోందని అసెంబ్లీలో బిల్లుకు ఆమోదం తెలిపి పార్లమెంట్‌లో అడ్డుకుంటుందని ఆగ్రహం వ్యక్తం

మిగతా 2 లో

## రాబోయే లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్‌కు
# ప్రీ ఫైనల్స్

### స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉన్నాం
### బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్



హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): రాష్ట్రంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలకు తాము సిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ అన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుతం రాబోయే లోకల్ బాడీ

మిగతా 2 లో




## పాలనాపరమైన విషయంలో సర్కార్ మరో కీలక నిర్ణయం

2023 బ్యాచ్ ఐఏఎస్ అధికారులకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్

సీఎస్ రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ

02



## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

విచారణ పేరుతో సిట్ అధికారులు వేధిస్తున్నారు

ఈ విషయం పై పిటిషన్ దాఖలు

సుప్రీంకోర్టు తలుపుతట్టిన ప్రధాన నిందితుడు ప్రభాకర్ రావు

02

## రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

అన్ని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి సూచనలు

హైదరాబాద్ ఉన్నత అధికారులతో మంత్రి పొన్నం సమీక్ష




హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం అయింది. ఇప్పటికే అన్ని జిల్లాల కలెక్టర్లకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అప్రమత్తంగా ఉండాలని సూచించారు. హైదరాబాద్‌లో భారీ వర్షాల

మిగతా 2 లో

## మరో పది రోజుల్లో నీట్ పీజీ 2025 పరీక్ష

### సిటీ ఇంటిమేషన్ స్లిప్పులు విడుదల చేసిన ఎన్బిఇ
### జులై 31న విడుదల కానున్న అడ్మిట్ కార్డులు



హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): దేశంలోని మెడికల్ పోస్ట్ గ్రాడ్యుయేట్ కోర్సుల్లో 2025-26 విద్యా సంవత్సరానికి ప్రవేశాలకుగానూ నీట్ పీజీ 2025 పరీక్ష మరో పది రోజుల్లో నిర్వహించనున్నారు. ఈ క్రమంలో పరీక్షకు సంబంధించిన సిటీ ఇంటిమేషన్ స్లిప్పులను నేషనల్ బోర్డ్

మిగతా 2 లో

# తెలంగాణలో రహదారుల విస్తరణకు మోక్షం



హైదరాబాద్, జూలై 23 (తీన్మార్ న్యూస్): కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి ఒక శుభవార్త అందించింది. రాష్ట్రంలోని 15 జాతీయ రహదారులను నాలుగు వరుసలుగా విస్తరించడానికి అనుమతి ఇచ్చింది. దీని కోసం రూ. 33,690 కోట్లు ఖర్చు చేయనుంది. ఈ ప్రాజెక్టు కింద మొత్తం 1,123 కిలోమీటర్ల మేర రహదారులను అభివృద్ధి చేస్తారు. ముఖ్యంగా, రద్దీని తగ్గించడంతో పాటు ఇతర రాష్ట్రాలకు రవాణా సదుపాయాన్ని మెరుగుపరచడమే ఈ నిర్ణయం ప్రధాన లక్ష్యం.

**రాష్ట్ర ప్రభుత్వం బాధ్యతలు**

ఈ విస్తరణ పనులకు అవసరమైన భూసేకరణ, అనుమతులను రాష్ట్ర ప్రభుత్వమే సమకూర్చాలి. అయితే, ఈ పనులకు అయ్యే ఖర్చు మొత్తాన్ని కేంద్ర ప్రభుత్వమే భరిస్తుంది. ఈ ప్రాజెక్టు 2028 నాటికి పూర్తికావాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ పనులలో జడ్చర్ల-కోదాడ మధ్య 219 కిలోమీటర్ల మేర విస్తరణ అతిపెద్ద ప్రాజెక్టుగా నిలుస్తుంది.

**విస్తరణ పనులు చేపట్టే జాతీయ రహదారుల వివరాలు:**

- ఎన్‌హెచ్ 63: బోధన్-నిజామాబాద్ (36 కి.మీ.)
- ఎన్‌హెచ్ 163: హైదరాబాద్-భూపాలపల్లి (26 కి.మీ.)
- ఎన్‌హెచ్ 167: జడ్చర్ల-కోదాడ (219 కి.మీ.)
- ఎన్‌హెచ్ 30: విజయవాడ-జగదల్‌పూర్ (రుద్రంపూర్, భద్రాచలం, కొత్తగూడెం, పాల్వంచ మీదుగా)
- ఎన్‌హెచ్ 765డీ: హైదరాబాద్ ఔటర్ రింగ్‌రోడ్డు-మెదక్ (63 కి.మీ.)
- ఎన్‌హెచ్ 353సీ: పరకాల-భూపాలపల్లి (61 కి.మీ.)
- ఎన్‌హెచ్ 61: కల్యాణ్-నిర్మల్ (53 కి.మీ.)
- ఎన్‌హెచ్ 365: నకిరేకల్-తానంచర్ల
- ఎన్‌హెచ్ 563: ఖమ్మం-వరంగల్ (119 కి.మీ.)
- ఎన్‌హెచ్ 63: నిజామాబాద్-జగదల్‌పూర్
- ఎన్‌హెచ్ 365: సూర్యాపేట-జనగామ నర్సంపేట బైపాస్‌రోడ్
- ఎన్‌హెచ్ 365బీబీ: ఖమ్మం-సత్తుపల్లి (81 కి.మీ.)
- ఎన్‌హెచ్ 163: మన్నెగూడ-రావులపల్లి (73 కి.మీ.)
- ఎన్‌హెచ్ 167: మహబూబ్‌నగర్ బైపాస్ రోడ్డు (11 కి.మీ.)

## పీఎం-కుసుమ్ యోజనతో రైతులకు అదనపు సాయం



హైదరాబాద్, జూలై 23 (తీన్మార్ న్యూస్): రైతుల భవిష్యత్తు కోసం, దేశ ఉజ్వల భవిష్యత్తు కోసం సాగుకు సౌరశక్తే మార్గం అంటూ కేంద్ర గనుల, బొగ్గు శాఖ మంత్రి కిషన్ రెడ్డి కీలక ప్రకటన చేశారు. ప్రధానమంత్రి కుశుమ్ యోజన (PM-KUSUM) ఫోకస్‌ను గుర్తు చేస్తూ తెలంగాణ రైతులకు భారీ ఊరట కలిగించే ప్రకటనను ఎక్స్ వేదికగా చేశారు. 'ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆలోచన ప్రకారం... వివిధ వ్యవసాయ భూముల్లో గ్రిడ్‌కి అనుసంధానమైన సోలార్ పవర్ ప్లాంట్లు, స్వతంత్రంగా పనిచేసే సౌర వ్యవసాయ పంపులు, గ్రిడ్‌తో అనుసంధానమైన సోలార్ పంపులను ఏర్పాటు చేయడం ద్వారా రైతులకు శక్తి భద్రత, నీటి భద్రత, ఆదాయ వృద్ధి, డీజిల్ ఆధారిత వ్యవసాయంపై ఆధారాన్ని తగ్గించడం, పర్యావరణ కాలుష్యాన్ని నివారించడం వంటివి ప్రధాన లక్ష్యాలుగా పెట్టుకున్నట్టు' అని కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి పేర్కొన్నారు.

**తెలంగాణకు ప్రత్యేకంగా మరో 450 మెగావాట్ల సామర్థ్యం మంజూరు**

ఈ సందర్భంగా కేంద్ర పునరుత్పాదక శక్తి శాఖ మంత్రి శ్రీ ప్రహ్లాద్ జోషికి కృతజ్ఞతలు తెలుపుతూ, "తెలంగాణకు అదనంగా 450 మెగావాట్ల డీసెంట్రలైజ్డ్ గ్రిడ్-కనెక్టెడ్ సోలార్ పవర్ ప్లాంట్లుకు ఆమోదం లభించిందని, అలాగే 20,000 సౌర వ్యవసాయ పంపులను కూడా మంజూరు చేశారు" అని కిషన్ రెడ్డి తెలిపారు. తెలంగాణకు అపారంగా ఉన్న సౌరశక్తి సామర్థ్యాన్ని గుర్తు చేస్తూ కిషన్ రెడ్డి తెలంగాణ సర్కార్‌పై తీవ్రమైన విమర్శలు చేశారు. "2026తో స్కీమ్ ముగుస్తుంది. అయితే ఇప్పటివరకు తెలంగాణలో పలు ప్రాంతాల్లో అమలు శూన్యంగా ఉంది. దీనిని వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతున్నాను. ఇప్పటి వరకు తెలంగాణ ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నది పూర్తి సత్యం" అని కిషన్ రెడ్డి విమర్శించారు.

PM-KUSUM స్కీమ్ కింద రైతులు తమ భూముల్లో సౌర విద్యుత్ ప్లాంట్లు ఏర్పాటు చేసుకుని వ్యవసాయ పంపులకు స్వయం శక్తిని పొందవచ్చు. మిగిలిన విద్యుత్‌ను గ్రిడ్‌కు పంపించి ఆదాయం వనరుగా మార్చుకోవచ్చు. దీని ద్వారా డీజిల్ ఆధారిత పంపుల నుంచి విముక్తి లభిస్తుంది. పర్యావరణానికి మేలు చేకూరుతుంది.

## బీసీ రిజర్వేషన్ల అంశంలో బీజేపీ ద్వంద వైఖరి

మొదటి పేజీ తరువాయి

చేశారు. ప్రస్తుతం ఢిల్లీ పర్యటనలో ఉన్న సీఎం రేవంత్ రెడ్డి బుధవారం (జూలై 23) కాంగ్రెస్ ఎంపీలతో కలిసి అక్కడ మీడియాతో మాట్లాడారు. బీసీ రిజర్వేషన్ల బిల్లులపై బీజేపీ తెలంగాణ చీఫ్ రామచందర్ రావు వితండవాదం చేస్తున్నారని విమర్శిస్తున్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇస్తామని మీరు ఇచ్చిన హామీని మీరే అమలు చేసుకోవాలని ఆయన అంటున్నారు. కానీ కాంగ్రెస్ కు ఓ రాజ్యాంగం, బీజేపీకి ఓ రాజ్యాంగం ఉండదని బీజేపీ నేతలు అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని చురకలంటించారు. బీసీ రిజర్వేషన్లలో ముస్లిం కోటా తొలగిస్తే బీసీ బిల్లులకు మద్దతిస్తామని కేంద్రమంత్రులు అంటున్నారు. మరీ మహారాష్ట్ర, ప్రధాని మోదీ సొంత రాష్ట్రం గుజరాత్‌లో ఎప్పటి నుంచో బీసీ రిజర్వేషన్లలోనే ముస్లింలకు కోటా ఉంది. దమ్మింటే ముందు అక్కడ తొలగించి తర్వాత తెలంగాణ గురించి మాట్లాడాలని సవాల్ విసిరారు. బీజేపీ వైఖరి ముస్లిం కోటాను అడ్డుకునే కుట్రగానే మేం భావిస్తున్నామన్నారు. బీసీ బిల్లులకు ఆమోదం తెలపకుండా సాకులు వెతుకుతున్నారని.. ముస్లిం కోటాను అడ్డంపెట్టి బీజేపీ నేతలు బీసీ బిల్లులను అడ్డుకుంటున్నారని విమర్శించారు. కేంద్రం బీసీ బిల్లులు ఆమోదించేలా విపక్షాన్నింటినీ ఏకం చేస్తామన్నారు.

## మరో పది రోజుల్లో నీట్ పీజీ 2025 పరీక్ష

మొదటి పేజీ తరువాయి




ఆఫ్ ఎగ్జామినేషన్స్ ఇన్ మెడికల్ సైన్సెస్ విడుదల చేసింది. ఇందులో అభ్యర్థుల పరీక్ష కేంద్రాలకు సంబంధించిన సిటీ సమాచారం ఉంటుంది. ఎన్‌బీఈఎంఎస్ అభ్యర్థులకు ఈ మెయిల్ ద్వారా వీటిని పంపుతుంది. పరీక్షకు సరిగ్గా నాలుగు రోజులు ముందుగా అడ్మిట్ కార్డులను వెబ్‌సైట్‌లో ఉంచనున్నారు. అంటే జులై 31న అడ్మిట్ కార్డులు విడుదల కానున్నాయి. ఇక ఆగస్టు 3వ తేదీన దేశ వ్యాప్తంగా పలు పరీక్ష కేంద్రాల్లో ఆఫ్‌లైన్ విధానంలో ఒకే షిఫ్టులో నీట్ పీజీ ప్రవేశ పరీక్ష నిర్వహించనున్నారు. దాదాపు 2.5 లక్షల మంది అభ్యర్థులు ఈ పరీక్షకు హాజరుకానున్నారు. అడ్మిట్ కార్డులను జారీ చేస్తుంది. పరీక్ష రోజున అభ్యర్థులు అడ్మిట్ కార్డ్, ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా ఓ ID కార్డుని తీసుకెళ్లాలి. పరీక్ష తర్వాత తుది ఆన్సర్ కీ రూపొందించి బోర్డు ఫలితాలను ప్రకటిస్తుంది. ఆ తర్వాత ఆన్‌లైన్ కౌన్సెలింగ్ ప్రక్రియ, సీట్ల కేటాయింపు ఉంటుంది. ఇతర సందేహాలకు అభ్యర్థులు హెల్ప్‌లైన్ నంబర్ ం91-7996165333 ద్వారా NBEMSని సంప్రదించవచ్చు. పని దినాల్లో ఉదయం 9:30 నుంచి సాయంత్రం 6 గంటల వరకు అధికారులు అందుబాటులో ఉండి సందేహాలు నివృతి చేస్తారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 2025-26 విద్యా సంవత్సరానికి ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రవేశాలకు నిర్వహించిన ఈఏపీసెట్ కౌన్సెలింగ్ జరుగుతున్న సంగతి తెలిసిందే. ఇందుకు సంబంధించి సీట్ల కేటాయింపు జాబితా బుధవారం (జులై 23) విడుదల చేయనున్నారు. తొలుత ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం జులై 22న ఈ జాబితా విడుదల చేయాల్సి ఉంది. కానీ సాంకేతిక కారణాల వల్ల జులై 23న విడుదల చేస్తున్నట్లు కన్వీనర్ తెలిపారు. ఈఏపీసెట్ కౌన్సెలింగ్‌లో ఈ ఏడాది దాదాపు 1.20 లక్షల మంది విద్యార్థులు వెబ్ ఆప్షన్లు ఇచ్చారు.

## ములుగు జిల్లాలో రికార్డు స్థాయిలో వర్షపాతం నమోదు

మొదటి పేజీ తరువాయి

వర్షపాతం నమోదయ్యింది. హైదరాబాద్‌లో రాత్రి నుంచి ఎడతెరపి లేకుండా వర్షం పడుతోంది. హైదరాబాద్ రోడ్లపై నీళ్లు నిలిచి వాహనదారుల ఇబ్బందులు పడుతున్నారు. ములుగు, జయశంకర్ భూపాలపల్లి , సూర్యాపేట్, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, రాజన్న సిరిసిల్ల, జగిత్యాల , మంచిర్యాల, మహబూబాబాద్, జిల్లాల్లో వర్షం దంచి కొట్టింది.

**వర్షపాతం వివరాలు**

- ములుగు జిల్లా వెంకటాపురం 25 సెం.మీ
- ఏటూర్ నాగారం 18 సెం.మీ
- మంగపేటలో 15 సెం.మీ
- హన్మకొండ 14 సెం.మీ
- భద్రాద్రి కొత్తగూడెం 12 సెం.మీ
- సూర్యాపేట లో 11సెం.మీ
- జయశంకర్ భూపాలపల్లి 10సెం.మీ
- ఖమ్మం, వరంగల్ 9.9సెం.మీ
- రాజన్న సిరిసిల్ల 9.6సెం.మీ
- మహబూబాబాద్ 9.6సెం.మీ
- మంచిర్యాల లో 9.5 సెం.మీ
- జగిత్యాల 9.1 సెం.మీ

**హైదరాబాద్**

- షేక్ పేట 8.6 సెం.మీ
- టోలిచౌకి 6.5సెం.మీ
- లంగర్ హౌస్ 6.2సెం.మీ
- గచ్చిబౌలి 6.1సెం.మీ
- శేర్లింగంపల్లి 5.8 సెం.మీ
- లింగంపల్లి,ఖాజా గూడా 5.2సెం.మీ
- చందానగర్, కూకట్ పల్లి, హఫీజ్ పేట్ , మియాపూర్ 4 సెం.మీ
- బహదూర్పుర , దూద్ బౌలి , మాదాపూర్, ఆఫీస్ నగర్ అత్తాపూర్ , జియాగూడ , కిషన్ బాగ్, గోల్కొండ, పటాన్చెరువు, ఆర్ సి పురం , చార్మినార్ మెహిదీపట్నం 3 సెం.మీ వర్షపాతం నమోదు.




## రాబోయే లోకల్ బాడీ ఎన్నికలు బీఆర్ఎస్‌కు ప్రీ ఫైనల్స్



మొదటి పేజీ తరువాయి

ఎన్నికలు బీఆర్ఎస్ కు ప్రీ ఫైనల్స్ అని కామెంట్ చేశారు. ఎన్నికల్లో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా కాంగ్రెస్ పార్టీ సక్రమంగా అమలు చేయలేదని అన్నారు. తులం బంగారం, ఆడబిడ్డలకు స్కూటీలు నీటి మూటలుగానే మారాయని అన్నారు. రాష్ట్రంలో మెజారిటీ రైతులకు ఇప్పటి వరకు రుణమాఫీ కాలేదని, దీంతో వారు అష్టకష్టాలు పడుతున్నారని ఆరోపించారు. మళ్లీ కేసీఆర్ సీఎం కావాలంటే స్థానిక ఎన్నికలే అత్యంత కీలకమని అన్నారు. ఆరు గ్యారంటీలు అంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీకి లోకల్ ఎలక్షన్లలో ప్రజలు కర్రకాల్చి వాత పెట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని నిరుపేదలకు రేషన్ కార్డులు ఇవ్వడం ప్రభుత్వ బాధ్యత అని కానీ మంత్రులు తామేదో ఘనకార్యం చేశామని చెప్పుకుంటున్నారని ఫైర్ అయ్యారు. రానున్న రోజుల్లో తాము మళ్లీ అధికారంలోకి వచ్చి ప్రభుత్వంతో పాటు పార్టీకి కూడా సమన్యాయం చేస్తా కేటీఆర్ అన్నారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం

తెలంగాణ బ్యూరో, జూలై 23 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు మరోసారి సుప్రీంకోర్టు తలుపుతట్టారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణ పేరుతో సిట్ అధికారులు వేధిస్తున్నారని పిటిషన్ దాఖలు చేశారు. విచారణ పేరుతో తరుచూ పోలీస్ స్టేషన్‌కు పిలుస్తున్నారని వాపోయారు. 2025, ఆగస్టు 4వ తేదీన ప్రభాకర్ రావు పిటిషన్ విచారణకు రానున్నట్లు సమాచారం. మరోవైపు ఫోన్ ట్యాపింగ్ కేసులో అరెస్ట్ చేయకుండా ప్రభాకర్ రావుకు కల్పించిన వెసులుబాటును కొట్టేయాలని ఇప్పటికే సిట్ సుప్రీంకోర్టును ఆశ్రయించిన విషయం తెలిసిందే. ఫోన్ ట్యాపింగ్ కేసులో ప్రధాన నిందితుడిగా ఉన్న ప్రభాకర్.. ఈ కేసు నమోదు కాగానే విదేశాలకు పారిపోయాడు. పోలీసులు ఒత్తిడి, అరెస్ట్ చేయకుండా సుప్రీంకోర్టు రక్షణ కల్పించడంతో తిరిగి హైదరాబాద్ వచ్చారు. సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు ఫోన్ ట్యాపింగ్ కేసులో విచారణకు హాజరు అవుతున్నారు. ఇప్పటికే సిట్ అధికారులు ప్రభాకర్ రావును పలుమార్లు విచారించారు. ప్రభాకర్ రావు దర్యాప్తుకు సహకరించడం లేదని.. ఆయనను అరెస్ట్ చేయకుండా కల్పించిన ఆదేశాలను కొట్టేయాలని సిట్ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఓ వైపు ఈ పిటిషన్□పై విచారణ జరుగుతుండగానే.. మరోవైపు సిట్ అధికారులు విచారణ పేరుతో వేధిస్తున్నారని ప్రభాకర్ దేశ సర్వోన్నత న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో సుప్రీంకోర్టు నిర్ణయంపై ఉత్కంఠ నెలకొంది.



## కంచ గచ్చిబౌలి కేసులో మరోసారి సుప్రీం కోర్టు సిరియస్

మొదటి పేజీ తరువాయి



కేసు విచారణ ఇవాళ సుప్రీం కోర్టులో జరిగింది. తెలంగాణ ప్రభుత్వం దాఖలు చేసిన అఫిడవిట్ పరిశీలనకు సమయం కావాలని ప్రతివాదులు కోరారు. దీంతో రెండు వారాల సమయం ఇస్తూ తదుపరి విచారణను ఆగష్టు 13కి వాయిదా వేసింది. కోర్టు అయితే ప్రస్తుతం అడవిని కాపాడారు కదా? అని చీఫ్ జస్టిస్ బీఆర్ గవాయ్ తెలంగాణ ప్రభుత్వం తరపున లాయర్లను ప్రశ్నించారు. దానికి ప్రస్తుతానికి కంచ గచ్చిబౌలి భూముల్లో అన్ని పనులు ఆపేశాం అని తెలంగాణ ప్రభుత్వం తరపు న్యాయవాది బదులిచ్చారు. అభివృద్ధి కోసం అడవులను నరకడం సమంజసం కాదు. రాత్రికి రాత్రి బుల్డోజర్ పెట్టి అడవిని తీసేద్దామనుకున్నారు. సుస్థిర అభివృద్ధి కోసం నేను అడ్వొకేట్ చేస్తున్నా. అడవిని కాపాడకుంటే అధికారులను అక్కడే టెంపరరీ జైలుకు పంపుతాం అని హెచ్చరించారాయన.

## బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటించాలి

న్యూ ఢిల్లీ, జులై 23 (తీన్మార్ న్యూస్): ఉపరాష్ట్రపతి జగదీప్ దన్‌ఖడ్ ఇటీవలే తన పదవికి రాజీనామా చేయడంతో ఆ స్థానానికి ఎన్నిక నిర్వహించేందుకు కేంద్ర ఎన్నికల సంఘం సన్నద్ధమవుతోంది. ఈ మేరకు లోక్‌సభ, రాజ్యసభలోని ఎలక్టోరల్ కాలేజీ ఎంపీలను సంప్రదిస్తోంది. రిటర్నింగ్ ఆఫీసర్ల పేర్లను ఖరారు చేసేందుకు సన్నాహాలు చేస్తోంది. మరో నెల రోజుల్లో ఉప రాష్ట్రపతి ఎన్నిక ప్రక్రియ పూర్తి కానుంది. ఈ నేపథ్యంలో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కేంద్రానికి కీలక ప్రతిపాదన చేశారు. బుధవారం ఆయన ఢిల్లీలో మీడియాతో మాట్లాడుతూ ప్రస్తుత హర్యానా గవర్నర్, తెలంగాణకు చెందిన బండారు దత్తాత్రేయకు ఉప రాష్ట్రపతి పదవి ఇవ్వాలని కేంద్రానికి సూచించారు. ఆయనకు ఆ పదవి కట్టబడితే బీసీలందికీ న్యాయం చేసినట్లు అవుతుందని అన్నారు. తెలుగు వారికి సరైన గౌరవం దక్కుతుందని తెలిపారు. తాను ఇండియా కూటమి తరపున మాట్లాడటం లేదని తెలంగాణ ప్రజల తరపున తన అభిప్రాయాన్ని చెప్పానని అన్నారు. బండారు దత్తాత్రేయను ఉప రాష్ట్రపతి అభ్యర్థిగా ప్రకటిస్తే తాను ఇండియా కూటమితో మాట్లాడుతా సీఎం రేవంత్ రెడ్డి కామెంట్ చేశారు.

## ఫోన్ ట్యాపింగ్ కేసులో సిట్‌కు బండి సంజయ్ లేఖ

### విచారణకు హాజరు కాలేనని పేర్కొన్న కేంద్ర మంత్రి బండి

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): ఫోన్ ట్యాపింగ్ కేసులో కేంద్ర మంత్రి బండి సంజయ్ సిట్ కు లేఖ రాశారు. నేటి విచారణకు హాజరు కాలేనని తెలిపారు. పార్లమెంట్ సమావేశాల దృష్ట్యా ఈనెల 28న హాజరవుతానని సిట్ కు లేఖ ద్వారా తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో బండి సంజయ్ ఫోన్ ట్యాపింగ్ కు గురైందని సిట్ గుర్తించింది. ఈ నేపథ్యంలో వాంగ్మూలం నమోదు చేసేందుకు సమయం ఇవ్వాలని సిట్ అధికారులు బండి సంజయ్ కి నోటీసులు ఇచ్చారు. దీంతో ఈ నెల 24న విచారణకు కేంద్ర మంత్రి సంసిద్ధత వ్యక్తం చేశారు. ఈ మేరకు హైదరాబాద్‌లోని లేక్ వ్యూ గెస్ట్ హౌస్ లో బండి సంజయ్ స్టేట్ మెంట్ నమోదుకు సిట్ అధికారులు రెడీ అయ్యారు. అయితే ప్రస్తుతం పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు సాగుతున్నందున నేటి విచారణకు రాలేనని సిట్ కు బండి తెలిపారు. ఈ నెల 28న వాంగ్మూలం ఇచ్చేందుకు సిద్ధమని తెలిపారు. అదే రోజున సంజయ్ తోపాటు ఆయన వ్యక్తిగత సిబ్బంది విచారణకు హాజరుకానున్నారు.

**బండి చేతిలో కీలక ఆధారాలు:**

కేసీఆర్ సర్కార్ తమ ఫోన్లను ట్యాప్ చేస్తున్నారని గతంలోనే బండి సంజయ్ ఆరోపించారు. అయితే ఈ తాజాగా ఆయన కేంద్ర నిఘా వర్గాల ద్వారా కీలక సమాచారం, ఆధారాలు సేకరించినట్లు తెలుస్తోంది. సిట్ ఎదుట హాజరైన సందర్భంలో ఈ ఎవిడెన్స్ ను దర్యాప్తు అధికారులకు అందజేయబోతున్నట్లు సమాచారం. మరో వైపు ఈ ఫోన్ ట్యాపింగ్ వ్యవహారాన్ని బీజేపీ అధిష్టానం సీరియస్ గా తీసుకున్నట్లు తెలుస్తోంది. జడ్జీల ఫోన్లను సైతం ట్యాప్ చేయడం, భార్యభర్తల బెడ్రూం మాటలను ట్యాప్ చేయడాన్ని తీవ్రంగాగా పరిగణిస్తున్న బీజేపీ అధిష్టానం ఈ కేసులు సీబీఐకి అప్పగించాలని కోరుతోంది. ఈ మేరకు ఇప్పటికే ఫోన్ ట్యాపింగ్ కేసును సీబీఐకి అప్పగించాలని హైకోర్టులో బీజేపీ లీగల్ సెల్ కేసు వేసింది. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, కేటీఆర్ పాత్రపై ఐబీ వర్గాలు ఆధారాలు సేకరిస్తున్నాయని ఇప్పటికే పెద్దాయన(కేసీఆర్) చెబితేనే ఫోన్ ట్యాపింగ్ చేశామని సిట్ ఎదుట అంగీకరించిన రాధాకిషన్ రావు అంగీకరించారనే టాక్ వినిపిస్తోంది. నాటి డీజీపీ ఆదేశాలతోనే ఫోన్ ట్యాపింగ్ చేసినట్లు ప్రభాకర్ రావు వెల్లడించారని దీంతో ఈ కేసులో కేసీఆర్, కేటీఆర్ ల చుట్టూ ఉచ్చు బిగిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో 28వ తేదీన బండి సంజయ్ దర్యాప్తు అధికారులకు ఏం చెప్పబోతున్నారు అనేది ఉత్కంఠగా మారింది.

## అందరికీ ఉపాధి కల్పించడమే భారతదేశ AI వ్యూహం లక్ష్యం

మొదటి పేజీ తరువాయి

ఉపాధి కల్పిస్తుందని అన్నారు. బుధవారం లోక్‌సభలో ఒక ప్రశ్నకు లిఖితపూర్వక సమాధానంగా, స్టాన్‌ఫోర్డ్ ఏఐ ర్యాంకింగ్‌లు భారతదేశం ఏఐ నైపుణ్యాలు, సామర్థ్యాలు మరియు కృత్రిమ మేధస్సును ఉపయోగించే విధానాలలో అగ్రస్థానంలో ఉందని శ్రీ వైష్ణవ్ అన్నారు. భారతదేశ ఏఐ వ్యూహం ప్రధానమంత్రి నరేంద్ర మోదీ దార్శనికతపై ఆధారపడి ఉందని, సాంకేతిక పరిజ్ఞాన వినియోగాన్ని ప్రజాస్వామ్యీకరించడం మరియు భారతదేశ కేంద్రీకృత సవాళ్లను పరిష్కరించడం, భారతీయులందరికీ ఆర్థిక మరియు ఉపాధి అవకాశాలను సృష్టించడం లక్ష్యంగా పెట్టుకుందని ఆయన అన్నారు. భారతదేశ ఏఐ వ్యూహం భారతదేశాన్ని కృత్రిమ మేధస్సులో ప్రపంచ నాయకుడిగా నిలబెట్టడం లక్ష్యంగా పెట్టుకుందని శ్రీ వైష్ణవ్ హైలైట్ చేశారు. భారతదేశ అభివృద్ధి లక్ష్యాలకు అనుగుణంగా బలమైన మరియు సమగ్ర ఏఐ పర్యావరణ వ్యవస్థను ఏర్పాటు చేయడానికి గత సంవత్సరం మార్చిలో IndiaAI మిషన్ ప్రారంభించబడిందని ఆయన అన్నారు.

## రాష్ట్ర వ్యాప్తంగా కురుస్తున్న వర్షాలతో ప్రభుత్వం అప్రమత్తం

మొదటి పేజీ తరువాయి

నేపథ్యంలో బుధవారం మంత్రి పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ సీపీ సీవీ ఆనంద్, కలెక్టర్ దాసరి హరిచందన, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్.వి కర్ణన్, హైడ్రా కమిషనర్ రంగనాథ్, మెట్రో వాటర్ వర్క్స్, ట్రాఫిక్ అధికారులతో ఆయన సమీక్ష నిర్వహించారు. ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని, హైదరాబాద్ లోని 141 వాటర్ లాగింగ్ పాయింట్స్ వద్ద ప్రత్యేక సిబ్బందిని ఏర్పాటు చేయాలని ఈ సందర్భంగా మంత్రి ఆదేశించారు. ఎస్టీఆర్ఎఫ్, ఎన్డీఆర్ఎఫ్ బృందాలు సైతం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మరో మూడు రోజుల పాటు భారీ వర్షాలు కురిసే అవకాశం ఉన్నందునా అన్ని విభాగాల అధికారులు అలర్ట్ గా ఉండాలన్నారు. గత వారం నగరంలో కురిసిన వర్షాలకు ట్రాఫిక్ అంతరాయం ఏర్పడిందని అలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని సూచనలు చేశారు.

## పాలనాపరమైన విషయంలో సర్కార్ మరో కీలక నిర్ణయం

హైదరాబాద్, జులై 23 (తీన్మార్ న్యూస్): పాలనాపరమైన వ్యవహారాల విషయంలో తెలంగాణ సర్కార్ మరో కీలక నిర్ణయం తీసుకున్నది. ఈ మేరకు 2023 బ్యాచ్ ఐఏఎస్ అధికారులకు ఆయా జిల్లాలకు సబ్ కలెక్టర్లుగా పోస్టింగ్ ఇస్తూ బుధవారం ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధికారిక ఉత్తర్వులు జారీ చేశారు. నారాయణఖేడ్ సబ్ కలెక్టర్‌గా ఉమాహారతి, భైంసా సబ్ కలెక్టర్‌గా సంకేత్ కుమార్, ఆర్మూర్ సబ్ కలెక్టర్‌గా అభిజ్ఞన్ మాల్వియా నియమితులయ్యారు. ఇక కల్లూరు సబ్ కలెక్టర్‌గా అజయ్ యాదవ్, భద్రాచలం సబ్ కలెక్టర్‌గా మృణాల్ శ్రేష్ఠ, బెల్లంపల్లి సబ్ కలెక్టర్‌గా మనోజ్‌లను నియమిస్తూ అఫీషియల్ ఆర్డర్స్ వెలువడ్డాయి.

